దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 249 | గురువారం 17. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ జరపాలి

రాష్ట్రంలో ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెల్లడైన లక్షలాది ఎకరాల భూ కుంభకోణాలు, 22-ఏ నిబంధనల అమలుపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన ప్రభుత్వ తీరును నిలదీశారు. సెక్షన్ 22-ఏపై జరిగిన చర్చ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోరెన్సిక్ ఆడిట్‌లో 23 లక్షల ఎకరాలు, వాటి లావాదేవీలకు సంబంధించి భయంకరమైన నిజాలు వెలుగుచూశాయని తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు రూ.8,000 కోట్ల నష్టం వాటిల్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. పుప్పాలగూడలోని ఇండస్ట్రియల్ జోన్ భూములు రెసిడెన్షియల్ ప్రాంతాలుగా మారి, రాఘవ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 63 ఫ్లోర్ల టవర్ల నిర్మాణాలు జరుగుతున్న తీరుపై అనుమానాలు వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ తిరస్కరించినా కమర్షియల్ అనుమతులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఐకియా సమీపంలో టెనెంట్ యాక్ట్ కింద 15 ఎకరాల భూమికి రాత్రికి రాత్రే పట్టాలు ఇవ్వడంపై విచారణ జరపాలని కోరారు. సీఎం ప్రకటించిన విధంగా 22-ఏ నుంచి నిజమైన సాధారణ ప్రజల ఆస్తులను మినహాయించడాన్ని స్వాగతిస్తున్నామని, అదే సమయంలో బడా బాబుల చేతుల్లో ఉన్న భూములను వెనక్కి తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను బయటపెట్టాలని, ఐడిఎల్ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

# ఓటుకు నోటు కేసు..

## రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ

● పిటిషన్లపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం



ఈ అంశంపై విచారణ జరిపే పరిధి ఏసీబీకి లేదన్న పిటిషనర్ల తరపు లాయర్లునాటి నిబంధనల ప్రకారం ఈ అంశాన్ని ఎన్నికల ప్రక్రియగానే చూడాలని వాదన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసుపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం (జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనా) విచారణ జరిపింది.తమపై నమోదైన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు చట్టపరంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారం ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య/ఎన్నికల నిబంధనలకు సంబంధించిందని, దీనిపై దర్యాప్తు చేసే అధికారిక పరిధి ఏసీబీకి లేదని స్పష్టం చేశారు. 2015లో కేసు నమోదైన నాటికి అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ... నాటి నిబంధనల ప్రకారం లంచం ఇవ్వడం/తీసుకోవడం అనే ప్రక్రియను ఎన్నికల కేసుగా చూడాలి తప్ప, అవినీతి నిరోధక చట్టం కింద నేరంగా పరిగణించలేమని న్యాయవాదులు వాదించారు.గతంలో ఈ కేసును సమగ్రంగా విచారించిన ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి పదవీ విరమణ చేయడంతో, ప్రస్తుత నూతన త్రిసభ్య ధర్మాసనం విచారణను మొదటి నుంచి చేపట్టింది. ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను విన్న ధర్మాసనం, తదుపరి తుది విచారణ తేదీని త్వరలోనే సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ద్వారా ఖరారు చేయనున్నట్లు వెల్లడించింది.

## ముఖేశ్ అంబానీ ఇంట భక్తిశ్రద్ధలతో గణనాథుడి పూజలు..

అంబానీ నివాసం యాంటిలియాలో ఘనంగా వినాయక చవితి వేడుకలు'యాంటిలియా చా రాజా'గా గణనాథుడికి ప్రత్యేక పూజలుభక్తి శ్రద్ధలతో హారతులు, పూజలు నిర్వహించిన అంబానీ కుటుంబ సభ్యులు వేడుకలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ సంప్రదాయం, ఆధునికత మేళవింపుగా సాగిన సంబరాలు ప్రముఖ పారిశ్రామిక వేత్త ముఖేశ్ అంబానీ నివాసంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అంబానీ కుటుంబ సభ్యులు తమ నివాసమైన 'యాంటిలియా' లో గణనాథుడిని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. ఇక్కడ కొలువైన గణపతిని 'యాంటిలియా చా రాజా'గా పిలుస్తూ విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సర్వాంగ సుందరంగా అలంకరించిన గణపతి విగ్రహానికి ముఖేశ్ అంబానీ.

# అంతా అబద్ధం..

## రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

● ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్
● తనతో పాటు పలువురి ఆస్తులపైనా సీబీఐ విచారణకు డిమాండ్
● అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎదురుదాడి
● గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ
● ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య



తొలి సమయం హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి. మిగతా 2 లో

## మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు


# పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

● అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు
● పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ
● గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు
● 22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి
● 47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి




# హరీశ్ రావుకు ఫాం హౌస్ ఉందంటడు స్పష్టంగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం

హరీశ్ రావు




తొలి సమయం హైదరాబాద్

సీఎం రేవంత్ రంగనాయక సాగర్ దగ్గర హరీశ్ రావుకు ఫాం హౌస్ ఉందంటడు. ఓ బ్రహ్మాండమైన ఫాం హౌస్ కట్టుకున్నడని అన్నడు. కనీసం అక్కడ ఉచ్చ పోసేందుకు రూం కూడా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ తనపై తన కుటుంబంపై చేసిన ఆరోపణలకు ఆధారాలతో సహా హరీశ్ రావు సమాధానం ఇచ్చారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అది వ్యవసాయ భూమి. ఇది నా 2018 ఎలక్షన్ అఫిడవిట్, 2023 అఫిడవిట్. వీటిలో స్పష్టంగా నా వ్యవసాయ భూమి వివరాలు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. ఈ రోజు ఒక గుంట భూమి కూడా ఎక్కువ లేదు.. తక్కువ లేదు. ప్రజలకు స్పష్టంగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. 2018, 2023 నా ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్ ప్రతీ సంవత్సరం నేను ఏం కొన్నా అనేది ఇన్‌కం టాక్స్ రిటర్న్‌లో కూడా స్పష్టంగా ఫైల్ చేశానన్నారు.స్థానిక వార్తలు ఈ భూమి మీద రెండేళ్ల నుంచి విజిలెన్స్, ఇంటెలిజెన్స్‌ను పెట్టి మా జిల్లా కలెక్టర్‌ను ఇప్పటికీ హైదరాబాద్‌కు 50 సార్లు పిలిచి ఉంటరు. కలెక్టర్లను, ఆర్డీవోలను, సర్వేయర్లను 50 సార్లు పిలిచి ఉంటరు హైదరాబాద్‌కు. విజిలెన్స్ ఎంక్వైరీలు, సీఐడీ ఎంక్వైరీలు పోలీసులు తిరుగుతనే ఉంటరు. నేను మా జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు, ఎమ్మార్వోకు ఒక చాలన్ కట్టి నా భూమి కొలిచి హద్దు బంద్‌లు పెట్టండని ఏడీ సర్వేకు చలాన్ కట్టిన. గవర్నమెంట్ కొలిచి నేను కొనుక్కున్న దాని కంటే నాకు ఒక గుంట తక్కువంది అని ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సర్వే చేసి సంతకం పెట్టి నాకు ఇచ్చిన డాక్యుమెంట్ ఇదన్నారు.ఇక ఆ రోడ్డు వేసింది నా కోసం కాదు. నాకంత అవసరం కూడా లేదు. అక్కడ చంద్లాపూర్ గ్రామానికి సిరిసిల్ల రోడ్డుకొచ్చే నక్ష రోడ్డు ఆ రోజు ఆ రిజర్వాయర్‌లో మునిగిపోయింది. మునిగిపోతే జిల్లా పరిషత్ తీర్మానం చేసి జెడ్పీ చైర్మన్, అప్పటి సర్పంచ్ లెటర్ వారందరి కోరిక మేరకు మాకు సిరిసిల్లకు రోడ్డు లేకుండా అయితుంది. మా పాత రోడ్డు అందులో మునిగిపోయిందని చెప్తే..అది ఈయన మున్సిపల్ డిపార్ట్‌మెంట్ వేసిందని కూడా తప్పు చెప్పిండు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వాళ్లే.. వాళ్ల చెరువులో రిజర్వాయర్ పోయింది కనుక ఆ రోడ్డు వేసింది ఇవ్వడం జరిగింది తప్ప అందులో ఎవరి కోసమో చేసింది లేదన్నారు.

## రైతు బజార్లు, రేషన్ డిపోల ద్వారా 60 రకాల సరుకుల పంపిణీ.. సీఎం చంద్రబాబు కీలక సూచన

● ధరల కట్టడితో ద్రవ్యోల్బణం నియంత్రణపై సీఎం చంద్రబాబు దృష్టి
● మార్కెట్ జోక్యంతో నిత్యావసరాల ధరలు తగ్గించాలని అధికారులకు ఆదేశం
● హైరిస్క్ ఉద్యాన పంటల పరిరక్షణకు రూ.190 కోట్లు కేటాయింపు
● సాగులో లేని భూముల్లో వర్షాధార పంటలు వేయించాలని నిర్ణయం


తొలి సమయం హైదరాబాద్



నిత్యావసరాల ధరలు సామాన్యుడికి భారం కాకుండా చూడాలని, ధరలకు కళ్లెం వేయడం ద్వారానే ద్రవ్యోల్బణాన్ని నియంత్రించగలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పంటల ఉత్పత్తి, సరఫరా, మార్కెట్ నిర్వహణపై ముందస్తు అంచనాలతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ద్రవ్యోల్బణం పెరగడానికి గల కారణాలను విశ్లేషించాలని, ఉత్పత్తికి, డిమాండ్‌కు .

## మోదీ 76వ పుట్టినరోజుకు తమిళనాడు చెఫ్ వినూత్న కానుక

● ఆరోగ్యకరమైన 76 రకాల సలాడ్లతో ప్రత్యేక విందు ఏర్పాటు
● పుచ్చకాయలపై ప్రధాని మోదీ, ఆయన తల్లి హీరాబెన్ చిత్రాల చెక్కడం
● ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమన్న చెఫ్ సెల్వకుమార్




## భారత్‌పై అమెరికా 100 శాతం సుంకం?

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై గరిష్ఠంగా 100 శాతం వరకు సుంకాలు విధించేందుకు చట్టపరమైన మార్గం త్వరలో ఏర్పడే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన రష్యా ఆంక్షల బిల్లుపై అమెరికా ప్రతినిధుల సభలో బుధవారం మధ్యాహ్నం తుది ఓటింగ్ జరగనుంది. బిల్లు ఆమోదం పొందితే అధ్యక్షుడి ఆమోదానికి పంపిస్తారు. మంగళవారం సాయంత్రం ప్రతినిధుల సభలో బిల్లు విధానపరమైన అడ్డంకిని అధిగమించింది. ఇద్దరు డెమోక్రాట్లు తమ పార్టీ నిర్ణయానికి భిన్నంగా రిపబ్లికన్లతో కలసి బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు. దీంతో తీర్మానం 241-211 ఓట్లతో ఆమోదం పొందింది. సెనేట్ ఇప్పటికే దీన్ని ఆమోదించింది.



## సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ- సైబర్ సేఫ్ గణేష్

### మహబూబాబాద్ పట్టణంలో సైబర్ సేఫ్ గణేష్ విగ్రహాన్ని సందర్శించిన ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



**తొలి సమయం మహబూబాబాద్, సెప్టెంబర్ 16:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మహబూబాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన "సైబర్ సేఫ్ గణేష్" వినూత్న థీమ్‌ను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సందర్శించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఎస్పీ పరిశీలించారు.

**సైబర్ భద్రతను గణేష్ ఉత్సవాలతో అనుసంధానం**
ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సైబర్ మోసాల నివారణ అంశాలను గణేష్ ఉత్సవాలతో అనుసంధానం చేసి అవగాహన కల్పించడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. మండపం వద్ద ఏర్పాటు చేసిన పోస్టర్లు, అవగాహన సందేశాల ద్వారా ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదు, ఖూ× మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలకు దూరంగా ఉండాలి, సోషల్ మీడియా ఖాతాలకు ప్రైవసి లాక్ వినియోగించాలి వంటి అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు.

**సెల్ఫీ పాయింట్ ద్వారా వినూత్న అవగాహన**
"నేను సైబర్ సేఫ్ -- మీరు సైబర్ సేఫ్" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా మండపం వద్ద ప్రత్యేక సైబర్ సేఫ్ గణేష్ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. గణేష్ దర్శనానికి వచ్చే భక్తులు సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు తీసుకుంటూ సైబర్ భద్రతపై అవగాహన సందేశాన్ని కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్‌ను వినియోగించడం పట్ల ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఓటిపి యుపిఐ ఆన్‌లైన్ గేమింగ్ మోసాలపై జాగ్రత్త**
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. బ్యాంకు అధికారులు, పోలీసులు, ప్రభుత్వ అధికారులు పేరుతో ఫోన్ చేసినా ఓటిపి, పిన్ సి వివి పాస్‌వర్డ్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని సూచించారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకుండా, తెలియని వ్యక్తులకు యూపీఐ ద్వారా డబ్బులు పంపకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. ఆన్‌లైన్ గేమ్స్, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు, రివార్డులు, లోన్ యాప్‌లు, కేవైసీ పేరుతో వచ్చే లింకులు తదితర వాటి విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**గోల్డెన్ అవర్‌లో 1930కు సమాచారం**
సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోసం జరిగిన వెంటనే స్పందించడం ద్వారా బాధితుడి డబ్బును నిలుపుదల చేసే అవకాశం ఉంటుందని, అందువల్ల సైబర్ మోసాల్లో గోల్డెన్ అవర్‌లోనే స్పందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ఖాతాలు, బ్యాంకింగ్ యాప్స్‌కు బలమైన పాస్‌వర్డ్‌లు మరియు భద్రతా సెట్టింగులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**కమిటీ సభ్యుల ప్రయత్నాన్ని అభినందించిన ఎస్పీ**
గణేష్ ఉత్సవాలను కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగా మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతతో ప్రజలకు ఉపయోగపడే అవగాహన వేదికగా మార్చేందుకు కమిటీ సభ్యులు చేపట్టిన ఈ కార్య క్రమాన్ని ఎస్పీ అభినందించారు. ఇలాంటి వినూత్న అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇంచార్జి సీఐ అంజలి, ఎస్.ఐ ఉమా,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యుపిఐ చెల్లింపులపై టాక్స్ వేసే యత్నం ను నిరశిస్తూ ఇవ్వాళ రేపు 5నిరసనలకు పిలుపు

**తొలి సమయం మహబూబాద్ సెప్టెంబర్ 16**
బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అని తెచ్చిన **GST, UPI** చెల్లింపుల మీద పన్ను వేసి , ప్రజల పై భారం వేసిన, వేస్తున్న విధానాన్ని **Cpi(ml)** మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ఒక ప్రకటన లో తెలిపారు..నేడు మహబూబాబాద్ లో విడుదల చేసిన ప్రకటన లో రవి మాట్లాడుతు **GST** పేరుతో ఇప్పటికే ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. నేడు సాధారణ ప్రజలనందరిని బజాజు చెల్లింపులకు అలవాటు చేసి నేడు టాక్స్ వేసే యత్నం అత్యంత మోసపూరిత చర్య. అమెరికా, వీసా, మాస్టర్ కార్డ్ ల వత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ చర్యకు ఉపక్రమించింది. తమ లావాదేవీలకు ఇవి నష్టం తెస్తున్నాయని అమెరికా ఆగ్రహిస్తున్నదని భయంతో, దాని ప్రభావంతో మోడీ ప్రభుత్వం ఈ చర్యకు ఉపక్రమించిటం అన్యాయం అన్నారు.ఇది ప్రజావ్యతిరేక చర్య దీని పై నిరసన తెలియజె యలన్నారు. అమెరికా ఒత్తిడికి లాగిపోయి కోట్లాదిమంది బజాజు వినియోగదారులపై కేంద్ర ప్రభుత్వం భారం వేసే విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 17,18 తేదీలలో ఎక్కడికక్కడ నిరసనలు తెలపాలని ప్రజలను కోరుతున్నాం..

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 16:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డుకు చెందిన బానోత్ యాకమ్మ,చింతనూరి సోమలక్ష్మి,15వ వార్డుకు చెందిన మచ్చ సంధ్య కి పురపాలక సంఘం కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత,కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల నిధులతో ఇందిరమ్మ మంజూరు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ .శ్రీనివాస రావు, కౌన్సిలర్లు బానోత్ విజయ,వేముల భారతి,కనుకుల సుభద్ర,ధారావత్ కిషోర్,వల్లందస్ ఉమా, అధికారులు తదితరులు ఉన్నారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి.. ఆరుగురు పిల్లలు మృతి

వి
నాయక నిమజ్జనంలో తీవ్ర అపశృతి చోటు చేసుకుంది. శిరీష చారిటబుల్ ట్రస్ట్‌లో చదువుతున్న ఆరుగురు పిల్లలు మృతి చెందారు. వినాయక చవిత సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మండలం పెద్దకంజర్లలో మూడు రోజుల పాటు గణేష్ పూజలు వైభవంగా నిర్వహించారు. నిమజ్జనం కోసమే నేరెడు చెరువుకు వినాయక విగ్రహాన్ని తీసుకెళ్లారు. అయితే ఈ క్రమంలో పిల్లలు చెరువులో గల్లంతయ్యారు. ఒకరిని మరొకరు కాపాడే ప్రయత్నంలో ఆరుగురు పిల్లలు నీటిలో మునిగిపోయారు. స్థానికులు రక్షించేలోపే నీటిలో మునిగిపోయి మృత్యువాత పడ్డారు. విద్యార్థులు 8,9,10వ తరగతి చదువుతున్నట్లు గుర్తించారు. నేరెడుచెరులో పెద్దపెద్దగుంతలు ఉండటం వల్ల పిల్లలు నీటిలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాని పరిశీలించారు. విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## ఉద్యోగుల ఆకాంక్షలు - జేఏసీ బాధ్యత - ప్రభుత్వం ముందున్న అవకాశం


**సిద్దిపేట, సెప్టెంబర్ 16,(దక్కన్ న్యూస్ సర్వీస్ )**
తెలంగాణలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన "చలో హైదరాబాద్" కార్యక్రమం వాయిదా పడటం ఉద్యోగ వర్గాల్లో సహజంగానే చర్చకు దారితీసిందని పెన్షనర్ల సంఘం రాష్ట్ర నాయకులు ఉస్మాన్ పాషా అభిప్రాయపడ్డారు ఇటీవలి జేఏసీ ఉద్యమం వాయిదా పై ఉద్యోగుల్లో భిన్న వాదనలు, అభిప్రాయాలూ రాష్ట్రంలో నెలకొన్న సోషల్ మీడియా ఆందోళన పరిస్థితుల్లో దక్కన్ విజన్ ప్రతినిధి తో మాట్లాడారు . ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఈ కార్యక్రమం వైపు చూసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లలో కొంత నిరాశ వ్యక్తమవుతున్నప్పటికీ, ఈ పరిణామాన్ని కేవలం ఒక ఉద్యమ కార్యక్రమం వాయిదాగా మాత్రమే చూడకుండా విస్తృత కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు .

**ఉద్యమాల వెనుక ఉన్నది సమస్యల పరిష్కార ఆకాంక్షయేనని,**
ఉద్యోగులు ఉద్యమం చేయాలని కోరుకోవడం ఉద్యమం కోసమే కాదు. తమకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావాలన్నదే వారి ప్రధాన ఆకాంక్షయని . పి ఆర్ సి పెండింగ్ డీఏలు, పెన్షన్ సంబంధిత అంశాలు, సీపీఎస్/ఎన్‌పీఎస్, ఉద్యోగుల భవిష్యత్తు భద్రత పదవి విరమణ ప్రయోజనాలు ఆరోగ్య పరిరక్షణ, ఇతర ఉద్యోగ పెన్షనర్ సమస్యలపై స్పష్టమైన పరిష్కారం రావాలని ఉద్యోగ వర్గాలు కోరుకుంటున్నాయని ఉస్మాన్ పాషా అన్నారు
ఈ నేపథ్యంలో ఒక భారీ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం సహజంగానే ఉద్యోగుల్లో ఆశలు పెరుగుతాయి. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమీకరణలు నిర్వహించడం, ఉద్యోగులను సమీకరించడం, కార్యక్రమం విజయవంతానికి సన్న హాలు చేయడం జరుగుతుంది.
అలాంటి కార్యక్రమం వాయిదా పడినప్పుడు కార్యక్రమంలో కొంత నిరాశ వ్యక్తం కావడం కూడా సహజమేనని,. అయితే ఆ నిరాశను ప్రతికూల భావనగా మార్చకుండా, సమస్యల పరిష్కారానికి తదుపరి మార్గం ఏమిటనే దిశగా ఆలోచించడం అవసరమన్నారు.

**వాయిదా అంటే ఉద్యమం ముగిసినట్టు కాదని,**
ఏ ఉద్యమంలోనైనా కార్యాచరణ తేదీలు, కార్యక్రమాల రూపాలు పరిస్థితులను బట్టి మారవచ్చు. ఒక కార్యక్రమం వాయిదా పడిందంటే ఉద్యోగుల సమస్యలు ముగిసిపోయాయని గాని, వాటి ఆకాంక్షలకు ప్రాధాన్యం లేదని గాని భావించాల్సిన అవసరం లేదు. ఉద్యమ కార్యాచరణలో చర్చలు, సంప్రదింపులు, ప్రభుత్వంతో సంభాషణ, అవసరమైతే శాంతియుత ప్రజాస్వామ్య కార్యక్రమాలు అన్ని సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే మార్గాలే. అందువల్ల "చలో హైదరాబాద్" వాయిదాను ఒక ముగింపుగా కాకుండా తదుపరి కార్యాచరణకు ముందు వచ్చిన ఒక విరామంగా చూడటం సముచితమని ఆయన అభిప్రాయపడ్డారు .
వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉమ్మడి సమస్యలపై ఒకే గొంతుతో మాట్లాడే వ్యవస్థగా జేఏసీకి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంటుందని,. అందుకే ఉద్యోగులు జేఏసీపై ఎక్కువ ఆశలు పెట్టుకున్నారని,
ఒక కార్యక్రమాన్ని ప్రకటించినప్పుడు ఎంత ఆస్తిత్వంతో స్పందిస్తారో, అది వాయిదా పడినప్పుడు అంతే ఆస్తిత్వంతో



కారణాలు, తదుపరి కార్యాచరణ గురించి తెలుసుకోవాలను కుంటారు. ఇది నాయకత్వంపై వ్యక్తిగతంగా కాకుండా, నాయకత్వంపై ఉన్న నమ్మకం మరియు అంచనాలకు ప్రతిబింబంగా చూడాలలని . ఈ సందర్భంలో జేఏసీ ఉద్యోగులకు ఎప్పటికప్పుడు స్పష్టమైన సమాచారం అందించడం, తదుపరి కార్యాచరణపై అవగాహన కల్పించడం మరింత విశ్వాసాన్ని పెంచుతుందన్నారు.



"చలో హైదరాబాద్" వంటి కార్యక్రమం వాయిదా పడిన సందర్భం ప్రభుత్వము-ఉద్యోగ సంఘాల మధ్య మరింత సానుకూల చర్యలకు అవకాశంగా మార్చుకోవచ్చుని,ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చించి, ఏ సమస్యలను తక్షణం పరిష్కరించవచ్చు, ఏ అంశాలకు కొంత సమయం అవసరం, ఏ అంశాలకు విధానపరమైన నిర్ణయాలు అవసరం అనే విషయాలపై స్పష్టత ఇవ్వగలిగితే ఉద్యోగుల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని,. అన్ని సమస్యలకు ఒకే రోజులో పరిష్కారం సాధ్యం కాకపోవచ్చు. కానీ సమస్యల పరిష్కారానికి ఒక స్పష్టమైన కార్యాచరణ, కాలపరిమితి కనిపిస్తే ఉద్యోగుల్లో ఆశాభావం ఏర్పడు తుందని,.. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే దృక్పథంతో పనిచేస్తున్నట్లు వారికి స్పష్టమైన భరోసా ఇవ్వాలని,ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే సమస్యలు మరింత సులభంగా పరిష్కరించవచ్చుని,. ఉద్యోగులు ప్రభుత్వానికి అందించే సేవలు ప్రజలకు ఎంతో కీలకం. అందువల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అనే భేదం లేకుండా ఈ మొత్తం సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేయడం మరింత ఫలప్రదంగా ఉంటుందన్నారు.

**ఉద్యమము- చర్చలు పరస్పర విరుద్ధాలు కావని,**
ప్రజాస్వామ్యంలో శాంతియుత ఉద్యమం ఒక హక్కు. అదే సమయంలో చర్చలు సమస్యల పరిష్కారానికి అత్యంత ముఖ్యమైన మార్గం. ఉద్యమం చేయడం అంటే చర్చలకు తలుపులు మూసి వేయడం కాదని,. చర్చలు జరపడం అంటే ఉద్యమం లక్ష్యాలను వదులుకోవడం కూడా కాదని .

ఈ రెండింటికీ అంతిమ లక్ష్యం ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం కనుగొనడమే కావాలని,. ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను భాగస్వాములుగా భావించడం, ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ ఆర్థిక, పరిపాలనా పరిమితులను కూడా పరిగణనలోకి తీసుకోవడం – ఈ రెండు దృక్కోణాలు కలిసినప్పుడే సాధికార ఫలితాలకు అవకాశం పెరుగుతుందని ఆయన అన్నారు

**ఐక్యతను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని,**
ఒక కార్యక్రమం వాయిదా పడిన సందర్భంలో ఉద్యోగుల్లో భిన్నాభిప్రాయాలు రావడం సహజం. కొందరు వెంటనే ఉద్యమ కార్యచరణ కొనసాగించాలని భావించవచ్చు. మరికొందరు చర్చలకు అవకాశం ఇవ్వాలని భావించవచ్చు. అభిప్రాయ భేదాలు ప్రజాస్వామ్యంలో సహజం. అయితే అవి ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీయకూడదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఉమ్మడి ప్రయోజనాలే కేంద్రబిందువుగా ఉండాలి. వ్యక్తులు, సంఘాలు, నాయకత్వాల కంటే సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉండాలి. తదుపరి అడుగు స్పష్టంగా ఉండాలి. ప్రస్తుతం అత్యంత ముఖ్యమైనది "ఎందుకు వాయిదా పడింది?" అనే చర్చలోనే నిలిచిపోవడం కాదు. "ఇక ముందు ఏం చేయాలి?" అనే ప్రశ్నకు సమాధానం కనుగొనడం.ముఖ్యమని పాషా దక్కన్ విజన్ ప్రతినిధితో మాట్లాడారు.
ప్రభుత్వం-జేఏసీ మధ్య చర్చలు జరిగితే వాటి పురోగతిని ఉద్యోగులకు తెలియజేయడం అవసరం. పరిష్కారం సాధ్యమైన అంశాలను ముందుగా పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. మరింత సమయం అవసరమైన అంశాలకు స్పష్టమైన కార్యాచరణ ఉండాలి.
అదే సమయంలో చర్చల ద్వారా ఆశించిన పురోగతి కనిపించని పరిస్థితిలో ప్రజాస్వామ్యబద్ధమైన తదుపరి కార్యాచరణపై ఉద్యోగ సంఘాలు సమిష్టిగా నిర్ణయం తీసుకోవచ్చన్నారు.
ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరవు. అందువల్ల ప్రభుత్వం, ఉద్యోగులు పరస్పర ప్రత్యర్థులు కాదు. రాష్ట్ర అభివృద్ధి అనే ఒకే లక్ష్యంలో భాగస్వాములు. ఈ భావనతో సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తే సంఘర్షణకు బదులుగా సంభాషణ అనుమానాలకు బదులుగా విశ్వాసం, నిరాశకు బదులుగా ఆశ ఏర్పడుతుందన్నారు.
"చలో హైదరాబాద్" వాయిదా ఉద్యోగుల్లో ఏర్పడిన నిరాశను ఎవరినీ నిందించే అంశంగా మార్చడం కంటే సమస్యల పరిష్కారానికి ఒక కొత్త అవకాశంగా మార్చుకోవడం మంచిదని,.
జేఏసీ ఉద్యోగుల ఆకాంక్షలను ప్రభుత్వానికి సమర్థవంతంగా తెలియజేయాలని,. ప్రభుత్వం కూడా ఉద్యోగుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు ముందడుగు వేయాలని . ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఐక్యతను కాపాడుకుంటూ ఓర్పుతో పరిణామాలను జేఏసీ గమనించాలని,రాష్ట్ర పెన్షనర్ల సంఘం నాయకులు మొహమ్మద్ ఉస్మాన్ పాషా అన్నారు.

**ఇంటర్వ్యూ :. వై యస్ శర్మ,సీనియర్ జర్నలిస్ట్**

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పారదర్శకంగా ఓటరు జాబితా తయారు చేయుటకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి...

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు,

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 16**
కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సిబ్బందితో కలిసి జిల్లాలో నీ గ్రామపంచాయతీ, వార్డులు, మున్సిపల్ పరిధిలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఇప్పటికే ముఖ్య ఎన్నికల అధికారి తెలిపిన షెడ్యూలు ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం సుమారు 88 వేల 8 వందల మందికి నోటీసులు అందించడం జరిగిందన్నారు, వారికి సూచించబడిన గుర్తింపు కార్డులను తీసుకొని వచ్చి సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న బూతు లెవల్ అధికారులను సంప్రదించి తమ ఓటును భద్రపరుచుకోవాలని విస్తృత ప్రచారం కల్పించడం జరుగుతుందని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ బి ఎల్ ఏ ల ద్వారా ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించి పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయుటలో తమ వంతు భాగస్వామ్యం



ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు భద్రపరుచుటకు కోసం ఎన్నికల సంఘం ఇప్పటికే చాలాసార్లు ప్రజలకు అవకాశం కల్పించిందని,ఇప్పుడు కూడా ఇంకా సమయం ఉందని, నోటీసులు అందుకున్న ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరి ఓటును తొలగించడం జరగదని, చనిపోయిన, షిఫ్టింగ్ అయినా, డబుల్ ఓటర్లు, మార్పులు, చేర్పులు కొత్తగా ఓటరు నమోదు కోసం సంబంధిత బూతు లెవల్ అధికారులను సంప్రదించి దరఖాస్తులు ఫామ్ లు పూర్తి చేసి అందించాలని సూచించారు.
వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలను సూచనలను విన్న ఆమె మాట్లాడుతూ బూతు లెవల్ అధికారులకు రెమినేషన్ కు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవడం జరిగిందని, త్వరలో వారికి సాలరీస్ అందించడం జరుగుతుందని తెలిపారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్, ఓటరు జాబితా, తదితర అంశాల కోసం ఎన్నికల సంఘం వెబ్సైట్ లో ఎలాంటి సందేహాలు సమాచారం కావాలన్నా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న, బిజెపి శ్యాం సుందర్ శర్మ, టిడిపి పిబి.రామారావు, బీఎస్పీ పార్టీ ఎల్. విజయ్ కాంత్, సిపిఐ పార్టీ విజయ్ సారధి, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, ఎలక్షన్ సూపర్డెంట్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, సిబ్బంది రాజు, ఇమాద్, రంజిత్, పాల్గొన్నారు

## రైతుల ఇబ్బందులు తొలగించేందుకు గ్రావెల్ రోడ్డు పనులు

- **30--40 ఏళ్లుగా రహదారి సమస్యతో అవస్థలు..**
- **పనులకు అడ్డంకులు సృష్టించవద్దంటున్న గ్రామ ప్రజలు.**




**తొలి సమయం, ఇల్లందు; సెప్టెంబర్, 16:**
ఇల్లందు: ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు పంట పొలాలకు వెళ్లే రహదారుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. గత 30--40 సంవత్సరాలుగా సరైన రహదారి సౌకర్యం లేక వ్యవసాయ పనులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారుతున్నా తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని, ఈ విషయంపై పలుమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.వర్షాకాలంలో మట్టి రహదారులు బురదమయంగా మారడంతో వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలను పొలాలకు తరలించడం, పంట దిగుబడులను తిరిగి గ్రామాలకు తీసుకురావడం కష్టతరంగా మారుతోందని రైతులు పేర్కొన్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనా ధారంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో పొలాలకు వెళ్లే మార్గాలను అభివృద్ధి చేయడం అత్యవసరమని వారు తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ తీర్మానం చేసినట్లు గ్రామ ప్రజలు వెల్లడించారు. ఈ సమస్యను ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవతో కలెక్టర్ ద్వారా గ్రావెల్ రహదారి పనులకు అనుమతులు లభించినట్లు తెలిపారు.ప్రస్తుతం గ్రావెల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, అటవీ సంరక్షణ చట్టానికి అనుగుణంగా ఎలాంటి చెట్లను తొలగించకుండా, గత 30--40 సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న రహదారికి మరమ్మతులు చేపడుతున్నట్లు గ్రామ ప్రజలు వివరించారు.అయితే కొందరు పత్రికా విలేకరుల పేరుతో వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం చేస్తూ, రైతుల అవసరాల కోసం చేపడుతున్న రహదారి పనులకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జరుగుతున్న రహదారి పనులను అడ్డుకోవద్దని, వాస్తవాలను తెలుసుకొని వార్తలు రాయాలని వారు కోరారు. ఇట్టి భూములను తమ తాత తండ్రుల నుంచి సాగులోకి ఉన్నాయని, ఇర్పా శంకర్, గుంపిడి శంకర్, ఇర్పా కృష్ణ, ఊకే సాగర్, ఇర్పా వెంకటేష్, సూరే వెంకన్న, తదితర రైతులు పాల్గొన్నారు.



# త్యాగాల తెలంగాణ వాస్తవ గాథ

## సెప్టెంబర్ 17 విలీనం, విమోచన కాదు

## ముమ్మాటికి దురాక్రమణ



తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 న జరిగింది ఏమిటో నేటికి మెజారిటీ తెలంగాణ ప్రజలకు తెలియదు. ఆనాటి రజాకర్ల, దేశ్ ముఖ్ ల, దొరల ఆగడాలు మాత్రమే సామాన్య ప్రజలకు తెలుసు ఆ క్రమంలోనే 1948 సెప్టెంబర్ 17 న దాడులు జరిగాయని తెలుసు. ఆ రోజు జరిగిందేమిటి? విలీనమా? విమోచనా? విద్రోహమా? దురాక్రమణ నా? అనేది ప్రతి సారి చర్చ జరుగుతూనే ఉంటుంది. ఏడు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చరిత్ర సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా తేల్చి చెప్పింది. ఇంకా చెప్పాలంటే ఆనాటి ఇండియా పాలకవర్గం వల్లబాయి పటేల్ నేతృత్వంలో 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణను దురాక్రమణ చేశారు.

చెరపలేని చరిత్రను, గత చారిత్రక సత్యాన్ని వివాదాస్పదం చేసి ప్రజల మన్నలను పొందాలని పాలక, ప్రతిపక్ష పార్టీల నేతలు కుటిల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకోలేనంత కాలం ప్రజలు పదే పదే మోసపోతుంటారని కామ్రేడ్ లెనిన్ అన్నట్లు... నిజమైన చరిత్ర, ప్రజల త్యాగాలు నేటి తరం ప్రజలకు వివరించనంతకాలం పాలకవర్గాలు చెప్పిందే ప్రజలు నమ్మి మోసపోతారు. రాజకీయ ప్రయోజనాల కోసం పాలకవర్గం తెలంగాణ ప్రజల త్యాగాలను తక్కువచేస్తుంది. ఆనాడు దురాక్రమణ చేసిన పాలక కాంగ్రెస్ పార్టీ విలీనమని, మత కోణంలో లబ్ది పొందాలని చూస్తున్న బిజెపి విమోచనని, ప్రజల ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధమున్న కమ్యూనిస్టులు ముమ్మాటికీ విద్రోహమని గత 78 ఏండ్లుగా ప్రచారం చేసుకుంటూనే ఉన్నారు.

నిజాం నిరంకుశ పాలనలో దేశ్ ముఖ్ లు, దొరలు, భూస్వాముల పెత్తనం, వెట్టి చాకిరి లాంటి ఆగడాలపై ఎర్రజెండా అండతో ఎదురు తిరిగారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా పంచాయతీలను ఏర్పాటు చేసి దొరల గడీల పాలనను రద్దు చేసింది. ప్రజలు వారి దైనందిన సమస్యలను వారే పరిష్కరించుకునే నాయకత్వాన్ని తయారు చేసుకున్నారు. దొర, పటేల్, పట్వారీ కుటిల వ్యవస్థను అరికట్టి ప్రజల ఏలుబడిని ఎత్తిపట్టి ప్రజాస్వామిక పాలనా సంస్కృతికి జీవం పోశారు. క్రమంగా హైదారాబాద్ రాష్ట్ర ప్రజలు పోరాటాన్ని ఉధృతం చేసి నైజాం పాలనను అంతమొందించే స్థాయికి వచ్చారు. వేలాది మంది మాన ప్రాణాలను దోచుకున్న ఊర్లలోని దొరలే కాదు నిజాం కూడా గద్దె దిగే పరిస్థితిని రైతాంగ పోరాటం కలిగించింది. నలువైపుల నుండి వస్తున్న పోరాట వార్తలు నిజాంను ఉక్కిరి బిక్కిరి చేశాయి. దీన్ని గమనించిన నిజాం పాలకులు ఆనాటి నెహ్రూ ప్రభుత్వంతో కుమ్మక్కయి “ఆపరేషన్ పోలో” పేరుతో వచ్చిన భారత సైన్యం నిజాం లొంగిపోయిన వెనుదిరిగి వెళ్ళకుండా తెలంగాణ ప్రజలపై దాడులు చేసి లక్షల మంది ప్రజలను చంపి, హింసించి తెలంగాణను దురాక్రమణ చేశారు. నిజాం లొంగిపోయాడని దొంగ మాటలు చెప్పిన పటేల్ ప్రజలపై దారుణమైన హింసకు పాల్పడిన ఖాసీం రజ్వి ని చాటుగా దాటించారు. ఊర్ల నుండి పారిపోయిన దొరలు కాంగ్రెస్ టోపీలతో గ్రామాల్లోకి చేరుకునేలా సైన్యం అండనిచ్చింది. దొరలకు రాజకీయ పదవులు కట్టబెట్టి ప్రజాస్వామిక ప్రతినిధులు అనే రూపాన్ని ఇచ్చి ప్రజలు ఏర్పాటు చేసుకున్న ప్రజా పంచాయితీలను కూల్చి ప్రజలను వంచించారు. ప్రజల వైపున పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులను మట్టుపెట్టేందుకు నెహ్రూ సేనలు పూనుకున్నాయి. హైదరాబాద్ రాష్ట్రం మీద నెహ్రూ-పటేల్ సర్కార్ సైనిక చర్య తెలంగాణ చరిత్రలో మాయని మచ్చ. ఆ సైనిక చర్య పురోగమిస్తున్న తెలంగాణ పీడిత ప్రజల విప్లవాన్ని ఊబిలోకి నెట్టింది. నిజాంను లొంగదీసుకోవడానికి వచ్చినట్లు చెపుతున్న సైన్యం అప్పుడప్పుడే భారత జనతా ప్రజాతంత్ర విప్లవానికి దారి చూపిస్తున్న వేగు చుక్కను హతమార్చింది. ఇంతటి దుర్మార్గాన్ని, దురాక్రమణను, విద్రోహాన్ని రాజకీయ పార్టీలు సుదినంగా చిత్రించబోవడం విషాదకరం.

హైదరాబాద్ స్టేట్ ఇండియాలో భాగం కానప్పటికి అవకాశవాద పాలనకు అలవాటుపడిన నిజాం పాలకులు మొదటి నుండి బ్రిటిష్ పాలకులతో సన్నిహితంగానే మెదులుకుంటున్నారు. టిప్పు సుల్తాన్ ను హతమార్చడంలో ఇంగ్లీష్ పాలకులతో విద్రోహ బుద్ధితో చేతులు కలిపిన నిజాం పాలకులు 1948 సెప్టెంబర్ 17 న నెహ్రూ ప్రభుత్వంతో చేతులు కలిపి తెలంగాణ ప్రజలను వంచించి, తెలంగాణ పోరాటాన్ని, తెలంగాణ ప్రజల స్వేచ్ఛను హరించివేశారు. తెలంగాణ ప్రజల పోరాటాన్ని ఎదుర్కోలేని నిజాం పాలకులు, తెలంగాణ సంపదపై కన్నేసిన ఆంధ్ర సంపన్నులు, తెలంగాణ మన చేతికి రాకుంటే కమ్యూనిస్ట్ పోరాటాల ద్వారా భవిషత్ లో మన అధికారానికే ముప్పు వాటిల్లుతుందని భావించిన కాంగ్రెస్ లు కలసి సెప్టెంబర్ 17 దాడి చేశారు. ఈ దాడి తాడిత పీడిత ప్రజలపై సామ్రాజ్యవాదులు మూకుమ్మడిగా చేసిన దుర్మార్గపు చర్యగా చరిత్రలో నిలిచిపోయింది. ఇండియాకు స్వాతంత్రం ఇచ్చే క్రమంలో తెలంగాణ లాంటి స్వతంత్ర సంస్థానాలు మా పాలనలో ఎన్నడూ లేవని వారి సంస్కృతి, జీవనం, సామాజిక, ఆర్థిక స్థితిగతులు వేరని వారికి ఇష్టం లేకుంటే ఆ ప్రాంతాలను మీరు స్వతంత్రంగానే వొదిలెయ్యాలని బ్రిటిష్ పాలకులు చాలా సూటిగా చెప్పారు. దేశంలో అధికారమే పరమవాదిగా స్వాతంత్ర ఉద్యమం చేసిన బ్రాహ్మణీయ శక్తులు అంబేద్కర్ ఉద్యమం వల్ల దళిత ముస్లింల ఐక్యత చూసిన నాయకులు కావాలనే గాంధీని ముందుపెట్టి లార్డ్ మౌంట్ బాటన్ తో రహస్య ఒప్పందం కుదుర్చుకొని ముస్లింలు అధిక జనాభా కలిగిన ప్రాంతాన్ని పాకిస్థాన్ దేశంగా విభజించారు. పాకిస్థాన్ విభజన వల్లనే దేశంలో బ్రాహ్మణ, బనియా వర్గాలకు అధికారం వచ్చింది. బ్రిటిష్ వాళ్ల నుండి బ్రిటిష్ పాలించిన ప్రాంతానికి మాత్రమే స్వాతంత్రం వచ్చింది. హైదరాబాద్, కాశ్మీర్ లాంటి పెద్ద సామంత రాజ్యాలకు ఇది వర్తించదు. బ్రిటిష్ పాలనకన్నా ముందునుండే స్వతంత్రంగా ఉన్న తెలంగాణపై కన్నేసిన కాంగ్రెస్ పాలకులు ఎలాగైనా తెలంగాణను ఆక్రమించుకోవాలని తెలంగాణ పై పోలీసు దాడి చేసి దుర్మార్గానికి ఒడికట్టారు.

హైదరాబాద్ సంస్థానంలో పాలన రెండు విధాలుగా సాగింది. ఒకటి నిజాం రాజ్యం ప్రత్యక్ష పాలనలో ఉండే ప్రాంతం ఈ ప్రాంతాన్ని సర్ఫేఖాస్ అనేవారు. రెండోది నిజాం పరోక్ష పాలనలో ఉండే ప్రాంతం. ఈ ప్రాంతం జమీందారులు, దొరలు, భూస్వాములు, దేశ్ ముఖ్ ల ఆధీనంలో ఉండేది. వీరు ఆ ప్రాంతం నుండి శిస్తులు వసూలు చేసి నిజాంకు చెల్లించేవారు. ఆయా ప్రాంతాల్లో పాలన చేసిన జాగీర్ దారులు నిజాం అండతో చేయని దుర్మార్గాలు లేవు. భూస్వాములు, దొరల నిరంకుశత్వం వల్ల 1910 లోనే నిజాం రాజు నిషేధించిన వెట్టి చాకిరి తెలంగాణ పరోక్ష పాలనలో కొనసాగింది. అణగారిన వర్గాల ప్రజలకు ప్రత్యక్ష పాలనలో దొరికిన చట్టపరమైన వెసులుబాట్లు భూస్వాముల పాలనలో లభించలేదు. వెట్టి చాకిరికి, దొరల పీడనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు ఉద్యమానికి ఆనాటి కమ్యూనిస్టులు నాయకత్వం వహించి ప్రజలను సాయుధ పోరాటం వైపు మరలించి గ్రామ గ్రామాన స్వయం రక్షక దళాలను ఏర్పాటు చేసి దొరల, భూస్వాముల ఆగడాలను, దోపిడీని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆంధ్ర మహాసభ పేరుతో ప్రారంభమైన భూస్వామ్య వ్యతిరేక రైతాంగ సాయుధ పోరాటం హైదరాబాద్ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసింది. ఆనాటి కాంగ్రెస్ పార్టీ, ఆర్య సమాజం జమీందార్లకు, భూస్వాములకు వత్తాసు పలికాయి. నిజాం రాజుకు, దొరలకు ఈ సంస్థలు వ్యతిరేకం కాదు. న్యాయమైన హక్కుల కోసం, విముక్తి కొరకు పోరాటం చేస్తున్న అణగారిన వర్గాల ప్రజలకు ఈ సంస్థలు వ్యతిరేకంగా పని చేశాయి. కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో సాగిన పోరాటం దొరలను తరిమి గడీలను ఆక్రమించుకొని ప్రజారాజ్యం నిర్మించుకున్న ప్రజలను నిజాం ఎదుర్కోలేక పోయాడు. అణగారిన ప్రజలకు, కమ్యూనిస్టులకు వ్యతిరేకమైన తెలంగాణ కాంగ్రేస్ నాయకులు నిజాంతో కుమ్మక్కయి తెలంగాణ ప్రజల మీద పోలీసు యాక్షన్ చేసి దురాక్రమణ చేసారు.

నెహ్రూ సైన్యం దురాక్రమణ చేసిన తర్వాత ఎవరికి నష్టం జరిగింది? ఎవరికి లాభం జరిగింది? ప్రజల పోరాటాలకు జడిసి పట్టణాలకు పారిపోయిన దొరలు, భూస్వాములు పల్లెలకు వచ్చారు. 1948 వరకు పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టులు చేసిన పోరాటంలో 400 మంది మరణిస్తే దేశానికి స్వాతంత్రం వచ్చి తెలంగాణ దురాక్రమణ జరిగిన 1948 నుండి 1950 వరకు సైన్యం జరిపిన హత్యాకాండలో నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా కర్ణాటక, మరట్వాడ ప్రాంతాల్లో మతం మారిన ఎస్సి, ఎస్టీ, బి.సి లను సుమారు రెండు లక్షల మందిని ఊచ కోత కోసారని, ముస్లింల నెత్తురు కాల్వలుగా పారాయని వీటిపై కేంద్రం నియమించిన పండిట్ సుందర్ లాల్ కమిటీ నిర్ధారించింది. ఉస్మానాబాద్, నాందేడ్, గుల్బర్గా, బీదర్ జిల్లాలు నాలుగింటిలోనే 18 వేల మందికి పైగా హత్యకు గురయ్యారు. మొత్తం సంస్థానంలో 40 వేల వరకు హతులైనట్లు సుందర్ లాల్ నివేదిక పేర్కొనగా ఈ మృతుల సంఖ్య రెండు లక్షలు ఉండవచ్చని ఉద్యమ సంస్థల నివేదికలు చెపుతున్నాయి. పోలీసు యాక్షన్ వల్ల గ్రామాలు వల్లకాడుగా మారాయి. లక్షల మంది హింసించబడ్డారు. రెండు లక్షల మంది కాన్సంట్రేషన్ క్యాంపులో నిర్బంధం అనుభవించారు. ఇల్లందు, ములుగు, నర్సంపేట, పాల్వంచ, కొత్తగూడెం, బూర్గంపాడు తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో వెయ్యికి పైగా ఏజెన్సీ గిరిజన గ్రామాలను తగులబెట్టారు. గిరిజన మృతుల సంఖ్య వెలుగులోకి రాలేదు. ఐదు వేల మంది మహిళలు మిలటరీ అత్యాచారాలకు గురయ్యారు.

నాలుగు వేల మందిని చంపి, రెండు లక్షల మందిని ఊచ కోత కోసి దురాక్రమణ చేసి ప్రజల మాన ప్రాణాలను హరించివేసిన సైనిక చర్యను కాంగ్రెస్ నేతలు విలీనం అంటున్నారు. విలీనమంటే ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగి శాంతియుతంగా జరగాలి. ముస్లింలను ఊచ కోత కోసి, ముస్లిం పాలన పోయి బ్రాహ్మణ పాలన వచ్చినందున ఇది విమోచన అంటుంది బిజెపి. నిజాం రాజు అధికారాలేవి 1956 వరకు తొలిగించలేదు. సైనిక చర్య తర్వాత నిజాం సైన్యం, నెహ్రూ సైన్యం, కాంగ్రెస్ పార్టీ వాలేంటీర్లు ఒక్కటై నరమేధం సాగించాయి. హైదరాబాద్ సర్వోన్నత అధికారిగా, రాజప్రముఖ్ గా నిజాం రాజు విశేష అధికారాలు అనుభవించాడు. ఆయన ఆస్తులు, అధికారాలకు బ్రాహ్మణ పాలకులు రక్షణ కల్పించారు. తెలంగాణ ను ఆంధ్రాలో కలిపే 1956 వరకు నిజాం రాజు చేతిలోనే అధికారం ఉంది. శాంతి భద్రతలు, విదేశాంగ వ్యవహారాలు, రక్షణ ఇండియన్ ప్రభుత్వ పరిధిలో ఉండగా సివిల్, క్రిమినల్, రెవిన్యూ జ్యుడిషియల్ అధికారాలన్నీ పాత పద్దతిలో నిజాం రాజు ఆధీనంలో ఉన్నాయి. ఎవరినుండి ఎవరికి విమోచన వచ్చినట్లు? ప్రజల నుండి నిజాం పాలకులకు విమోచన కలిగింది. ప్రజల నుండి దొరలు, భూస్వాములకు విమోచన కలిగింది. నిజాం నుండి కాంగ్రెస్ పార్టీకి అధికార మార్పిడి జరిగింది. దీన్ని ఎలా విమోచన అంటారో ఉత్సవాలు చేసుకునే బిజెపి చెప్పాలి. కమ్యూనిస్టులు ఇది విద్రోహం అంటున్నారు. ద్రోహం చేయాలంటే ముందు విశ్వాసం కల్పించాలి. ఆ విశ్వాశానికి విరుద్ధంగా వ్యవహరిస్తే అది విద్రోహం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ 1946 నుండి నేటివరకు అలాంటి విశ్వాసం కల్పించలేదు. అది నేరుగా దురాక్రమణకే తెగబడింది. తెలంగాణను ఆంధ్రలో కలపడం కూడా దురాక్రమణనే. అందువల్ల కమ్యూనిస్టులు చెపుతున్నట్లు ఇది విద్రోహ దినం కాదు. సెప్టెంబర్ 17 విషయమై తెలంగాణ ఉద్యమ సమయంలో, తెలంగాణ సాధించిన తర్వాత నుండి ఇప్పటివరకు కిమ్మనకుండా ఉన్న కెసిఆర్ ప్రభుత్వం తన పాలన కాలంలో కొత్త రాగం ఎత్తుకుని సెప్టెంబర్ 17 ను ‘తెలంగాణ జాతీయ సమైక్యతా దినం’ గా పాటించి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి లాగా హిందువులను వెనుకేసుకొని రాకుండా కాంగ్రెస్ లాగా ముస్లింలను వెనుకేసుకోకుండా మధ్యస్థంగా కెసిఆర్ వ్యూహాత్మకంగా మెదులున్నాడు కాని తెలంగాణలో వాస్తవంగా జరిగిన మారణ కాండన చరిత్రను బహిర్గతపరచలేదు. సెప్టెంబర్ 17 న జరిగిన చరిత్ర సాక్షాలు చరిత్రలో లిఖించబడి ఉండగా ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలు సెప్టెంబర్ 17 చరిత్రను వారికి అనుకూలంగా వాడుకుంటున్న వారిలో కెసిఆర్ కూడా చేరాడు. మొత్తంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప మరో అంశం కనపడడం లేదు.

దేశమంతా బ్రిటిష్ పాలనలో కొంత అభివృద్ధి చెంది, ప్రజలు విద్య నేర్చుకొనగా తెలంగాణ మాత్రం 400 ఏండ్లు నిజాం పాలనలో విద్యకు, అభివృద్ధికి దూరమయ్యారు. పోరాటాలతో తరతరాలు నష్టపోయారు. అలాంటి తెలంగాణను అప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉన్న సీమాంధ్రతో కలపడం వల్ల చాలా నష్టం జరిగింది. ఉద్యోగాలు, ఉన్నత విద్యలో సీట్లు, రాజకీయ అవకాశాలు, వ్యాపారాల్లో అవకాశాలు అన్ని తెలంగాణకు దక్కకుండా పోయాయి. ఇంతటి అన్యాయం జరిగిన తెలంగాణ కోసం ఎలాంటి అభివృద్ధి చేయాలో ఆలోచించాల్సిన రాజకీయ పార్టీలు ప్రతి అంశాన్ని వక్రీకరించి రాజకీయ రంగులు పులిమి ఆటలు ఆడుచున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా తెలంగాణ గోసను, తెలంగాణ చరిత్రను రాజకీయాలకు వాడుకోవడం ఆపి తెలంగాణ అభివృద్ధికి ప్రణాళికలు వేయాలి. నిజాం కాలం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగిన అన్ని రకాల ఉద్యమాల్లో నష్టపోయిన కుటుంబాలను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి అన్ని రకాల సహాయం అందించాలి.

ఏ కోణంలో చూసిన సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజల మీద ఏక పక్ష దాడి తో పాటు దురాక్రమణ జరిగింది. ఈ దురాక్రమణ వల్లే తెలంగాణ ప్రాంతాన్ని బాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో బ్రాహ్మణ పాలకులు ఆంధ్ర రాష్ట్రంలో బలవంతంగా కలిపారు. ఇది రెండో దురాక్రమణ. రెండు సార్లు దురాక్రమణకు గురైన తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత దోపిడీకి గురైనది. కాంగ్రెస్ పార్టీ నైజం తెలుసుకొని వినోభా బావే భూదానోద్యమం ఎవరికి మేలు చేసిందో ప్రజలు ప్రత్యక్షంగా చూసారు. దురాక్రమణలను, దోపిడీ పీడనలను తట్టుకోలేని ప్రజలు మళ్ళీ విప్లవ బాట పట్టారు. నక్సలైట్ల ఉద్యమంలో చేరి దొరల, భూస్వాముల ఆగడాలపై తిరగబడ్డారు. రూపం మార్చి దోపిడీ కొనసాగిస్తున్న భూస్వాముల భూములను పేద ప్రజలు పంచుకొని దొరలను మళ్ళీ గ్రామాల నుండి ప్రారదోలారు. 1995 లో మారోజు వీరన్న నాయకత్వంలో మలిదశ ఉద్యమం మొదలై ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. త్యాగాల పునాదుల మీద రాష్ట్రం సాదించాక మళ్ళీ అదే తంతు పునరావృతమైంది. భూములు వొదిలి వెళ్లిన దొరలు భూస్వాములు గ్రామాల్లోకి వచ్చి అణగారిన వర్గాల ప్రజల నుండి భూములు గుంజుకొని దోపిడీని కొనసాగిస్తున్నారు. తెలంగాణ అణగారిన శ్రామిక వర్గాల విముక్తి కోసం మరో పోరాటం అవసరమని ప్రజల నుండి మరో భలమైన పోరు నినాదం వినిపిస్తుంది.

-సాయిని నరేందర్
న్యాయవాది ,సామాజిక, రాజకీయ విశ్లేషకులు
9701916091




## మున్సిపాలిటీ వార్డులలోని సమస్యలు పరిష్కరించాలి

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 16:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో తాగునీరు, డ్రైనేజీ, దోమల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని బీఆర్ఎస్ కౌన్సిలర్లు పురపాలక సంఘం కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలనీ,వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.తాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని,దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వినయ్ రెడ్డి, శరత్ యాదవ్, రాము, కృష్ణ, సుజాత హరి, శారదా సురేష్, రాజమణి, అరుణ కుమారి పాల్గొన్నారు.

## ఎ.ఐ .కె.ఎం.ఎస్. జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి.

### రొంపేడులో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ.



**తొలి సమయం, ఇల్లందు; సెప్టెంబర్, 16:**
సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ నాయకులు వాంకుడోత్ లాల్‌సింగ్, గుగులోత్ రాము, పులియాల అప్పయ్య, పోశం కోటయ్య, జరుపుల చందర్, బానోత్ బిచ్చా, జాటోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిపై బీఆర్ఎస్ అనుచిత వ్యాఖ్యలు తగవు

- వ్యాఖ్యలనుఉపసంహరించుకోవాలి.
- డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.





**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 16:**
ఇల్లందు: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ, పొంగులేటి అనుచరుడు మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేపడుతూ ప్రజలకు చేరువవుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 58, 59 జీవోల పేరుతో భూ ఆక్రమణలు జరిగాయని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, ధరణి వ్యవస్థలో లోపాల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ధరణి స్థానంలో భూభారతి వ్యవస్థను తీసుకువచ్చి సామాన్యులు సులభంగా భూ రిజిస్ట్రేషన్లు చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలకు పారదర్శకమైన పాలన అందుతున్న తీరును బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మల్లిబాబు యాదవ్ అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బండిపాడు గ్రామపంచాయతీ బాధ్యులు గుగులోత్ రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు దేరంగుల తిరపయ్య, బండి ఉపేందర్, తురక బిక్షం, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య, పగిడిపల్లి రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఈనెల 19న నరేంద్ర ఠాకూర్ పర్యటన

### వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు..

### హిందీ ఉపాధ్యాయులకు సత్కారం.




**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 16:**
అఖిల విశ్వ గాయత్రీ పరివార్ కేంద్రం శాంతికుంజ్ హరిద్వార్ దక్షిణ భారత ప్రతినిధులు నరేంద్ర ఠాకూర్‌జీ, సందీప్‌జీ, రిషబ్ సింగ్‌జీలు దక్షిణ భారత పర్యటనలో భాగంగా ఈనెల 19న ఇల్లందుకు రానున్నట్లు గాయత్రీ పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లందులో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జర్నలిజం ప్రిన్సిపాల్ మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం గాయత్రీ పరివార్ వ్యవస్థాపకులు, స్వాతంత్ర్య సమరయోధులు, యుగనిర్మాణ సాహిత్య రచయిత పండిత్ శ్రీరామ్ శర్మ ఆచార్య, మాతా భగవతీ దేవి శర్మల జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఢిల్లీ, హరిద్వార్‌లోని దేవసంస్కృతి విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న జాతీయస్థాయి కార్యక్రమాలపై శాంతికుంజ్ ప్రతినిధులు సందేశాన్ని అందించనున్నట్లు తెలిపారు.హిందీ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇల్లందు మండలంలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలలకు చెందిన హిందీ ఉపాధ్యాయులను వారి విశిష్ట సేవలకు గాను సత్కరించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉమాశంకర్, ఎంపీడీవో ధన్‌సింగ్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం గాయత్రీ ప్రజ్ఞామండలి, గాయత్రీ పరివార్ కార్యకర్తలు, సంఘసేవకులు, ధార్మిక, ఆధ్యాత్మిక, పర్యావరణ రంగాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, పట్టణ పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ కోరారు.

## శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ వారి మహా అన్నదాన కార్యక్రమం



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 16:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ యాజమాన్యం చిలుముల షర్మిల మహేష్, చిలుముల మహేష్,చిలుముల నరేష్ లు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద కార్యక్రమం రైస్ మిల్ ఆవరణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైస్ మిల్ యాజమాన్యం భక్తిశ్రద్ధలతో నవరాత్రి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు,ప్రజలకు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీరంగాపూర్ సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన ఏఐటియుసి నేతలు



**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 16**
సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ హైకోర్టు అడ్వకేట్ సంతోష్ నాయక్... వనపర్తి జిల్లా శ్రీరంగాపురం లో సాంఘిక సంక్షేమ హాస్టల్ ను బుధవారం సందర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ. హైకోర్టు అడ్వకేట్ సంతోష్ నాయక్ అక్కడ ఉన్న విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులకు నాణ్యవంతమైన భోజనం అందించాలని.. హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని. విద్యార్థులకు ప్రతినెల హెల్త్ క్యాంపు ను ఏర్పాటు చేయాలని. హాస్టల్ నుంచి స్కూల్ వరకు 3 కిలోమీటర్ల దూరం నడవాల్సిన పరిస్థితి విద్యార్థులకు నెలకొందన్నారు. స్కూల్ కి రావడానికి పోవడానికి ఆరు కిలోమీటర్ల దూరం నడుస్తున్నారని తక్షణమే ప్రత్యేక బస్సును స్కూల్ సమయంలో ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూలు పంపించాలన్నారు.. హైకోర్టు అడ్వకేట్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా విద్యను అభ్యసించాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నరేష్ తదితరులు ఉన్నారు..

## టీకాలు మరియు గర్భిణీ స్త్రీల నమోదు ప్రక్రియ ను పరిశీలించిన సబ్ యూనిట్ అధికారి..



**తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 16**
గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు నిర్వహిస్తున్న జాతీయ టీకాల కార్యక్రమం మరియు గర్భిణీ స్త్రీల నమోదును సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ దగ్గర నుండి 16 సంవత్సరాల పిల్లలకు సరియైన సమయంలో టీకాలు అందించాలని, వారి ఎగుదలకు ఈ టీకాలు సహకరిస్తాయని తెలిపినారు, అలాగే వ్యాక్సిన్ నాణ్యతను కోల్డ్ చైన్ సిస్టం లో ఉంచాలని తెలిపినారు ఈ వ్యాక్సిన్ ను ఎండ వేడితగలకుండా చల్లటి ప్రదేశంలో ఉంచాలని కోరినారు టీకాలు వేయడం వల్ల దీర్ఘకాలిక జబ్బులు రాకుండా కాపాడుతాయని వారు తెలిపినారు టీకాలు వేసేటప్పుడు పిల్లలు కదలకుండా చూసుకోవాలని వేసిన తర్వాత అరగంట తల్లి పిల్లను కూర్చోబెట్టాలని తెలిపినారు, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉన్నప్పుడు ఇంటికి పంపించాలని సూచించారు, అలాగే గర్భిణీ స్త్రీలను సరియైన సమయంలో నమోదు చేయాలని వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని కోరినారు అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ నందు డెలివరీ అయ్యే విధంగా చూడాలన్నారు, గవర్నమెంట్ హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ క్షేమకరమని వారికి తెలియజేయాలని కోరినారు అలాగే ఐరన్ మాత్రలు 180 మరియు టి డి రెండు డోసులు ఇవ్వాలని తెలిపినారు ఇంకా ఏమైనా కాంప్లికేషన్స్ ఉంటే డాక్టర్ గారికి చూపించాలని క్షేమకరమైన డెలివరీ ప్రయత్నం చేయాలని టార్గెట్స్ లో జిల్లాను అగ్రభాగాన ఉండాలని కృషి చేయాలని కోరినారు

## హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్ట్ చేయాలి




భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కల్పిత నాయకుడు అంటూ అవమానపరిచేలా హమారా ప్రసాద్ అనే వ్యక్తి పుస్తకం రిలీజ్ చేస్తున్నాడని, అతనిపై ఉపా చట్టం ప్రయోగించి వెంటనే అరెస్టు చేయాలని కేసముద్రం సర్కిల్ సీఐ సత్యనారాయణకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను, భారతజాతిని, జాతీయ నాయకులను, రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ కల్పిత నాయకుడు అంటూ ఈ నెల 18న బుక్కు రిలీజ్ చేస్తున్న హమారా ప్రసాద్ అనే వ్యక్తిని ఉపాచట్టం కింద అరెస్టు చేయాలని, అలాగే రాజ్యాంగాన్ని రక్షించాలని, జాతి ,కుల మతాలపై, జాతీయ నాయకులపై తప్పుడు మాటలు మాట్లాడిన ,తప్పుడు వ్రాతలు రాసిన వారిని చట్టపరంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు , బాధ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 16:**
కేసముద్రం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (కల్వల) తో పాటు మండలంలోని మిగతా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం బస్సు రూట్ వేయాలని మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ను సామాజిక కార్యకర్త చందర్ రెడ్డి మణికంటి కోరారు. ఈ మేరకు డిపో మేనేజర్ కల్యాణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు బసు సౌకర్యాన్ని కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో మేలు జరగడంతో పాటు డ్రపౌట్స్ తగ్గి అడ్మిషన్స్ పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం వల్ల విద్యార్థులతో పాటు సామాన్య ప్రజలకు,రైతులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

హిమాయత్‌నగర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేలాది మంది ఆర్టీసీ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక కార్యదర్శి ఈ. అశ్వత్థామరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనానికి ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏ.పీ. మిథున్‌రెడ్డి, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్, ఐఎన్‌టీయూసీ సంయుక్త కార్యదర్శి ఇందిరారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితరులు హాజరయ్యారు. తెలంగాణ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్‌లో విలీనమైందని, వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా మొగుళ్ల రాజిరెడ్డిని ఈ సమ్మేళనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అశ్వత్థామరెడ్డి ప్రకటించారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యల పై తనకు మొదటి నుంచే అవగాహన ఉందన్నారు. 2019లో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసిన సమయంలో



అశ్వత్థామరెడ్డితో కలిసి తాను అనేక డిపోలను సందర్శించి కార్మికులకు అండగా నిలిచానని మంత్రి తెలిపారు. పలు డిపోలకు వెళ్లి కార్మికులను కలసి వారి సమస్యలను తెలుసుకున్నామని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనూ సమ్మెలో ఉన్న కార్మికులను కలిసి వారికి మద్దతు తెలిపినట్లు గుర్తుచేశారు. కార్మికులకు న్యాయం జరిగితే ఉత్పాదకత పెరుగుతుందని, సంస్థలు కూడా మెరుగ్గా పనిచేస్తాయని మంత్రి అన్నారు.

కార్మికుల సంక్షేమం, సంస్థల అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. 4,584 కొత్త ఉద్యోగాల భర్తీ జరిగిందని చెప్పారు. కారుణ్య నియామకాల ద్వారా కూడా 2 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు కావడంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ఈ పథకం ప్రయోజనం అందుతోందని తెలిపారు. కార్మికులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, తాను కలిసి ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని తెలిపారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ జలమండలిలో మొగుళ్ల రాజిరెడ్డి అన్ని విభాగాల కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ఫలితంగా జలమండలి ఉద్యోగులు మొగుళ్ల రాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు. త్వరలో జరిగే ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో నూతన అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ అభ్యర్థి ఈ. అశ్వత్థామరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ కార్మికుల సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జరిగే ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (ఏ-4522) విజయానికి ప్రతి ఒక్క ఆర్టీసీ కార్మికుడు కృషి చేయాలని కోరారు.

# హత్య కేసును ఛేదించిన ఎల్‌బీనగర్ ఎస్ఓటీ, నాగోల్ పోలీసులు

మల్కాజిగిరి : మల్కాజిగిరి సీపీ బి. సుమతి, ఐపీఎస్ పర్యవేక్షణలో నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఎం.డి. నయీమ్ (31) హత్య కేసును ఎల్‌బీనగర్ ఎస్ఓటీ, నాగోల్ పోలీసులు ఛేదించారు. విశ్వసనీయ సమాచారం మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల్లో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నయీమ్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ నాగోల్ బండ్లగూడలోని రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్నాడు. అతనిపై గతంలో పలు క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని, ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా ఉన్నాడని పోలీసులు తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం నయీమ్‌కు సయ్యద్ రబ్బానీ, ఒట్ల దినకర్, కనకం ఉమామహేశ్ తదితరులతో గతంలో స్నేహం ఉండేది. అయితే గత రెండు నెలలుగా వీరి మధ్య విభేదాలు, బెదిరింపులు, పరస్పర



గొడవలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నయీమ్‌ను హత్య చేసేందుకు నిందితులు కుట్ర పన్నినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 14న బండ్లగూడలోని సుప్రీమ్ వైన్స్ వద్ద నయీమ్‌పై నిందితులు దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ముందుగా అతని కళ్లలో కారం పొడి చల్లి, వేట కొడవలితో తల, కుడి చేతిపై దాడి చేశారని పేర్కొన్నారు. అనంతరం అక్కడ ఉన్న ఇనుప కడాయితో తలపై బలంగా కొట్టడంతో నయీమ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో నిందితుల నుంచి వేట కొడవలి, ఇనుప కడాయి, సుత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కారు, రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిందితులపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

**రౌడీషీటర్లు, పాత నేరస్తులకు హెచ్చరిక..**

హత్యలు, హత్యాయత్నాలు, బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి పోలీసులు హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తును మల్కాజిగిరి సీపీ బి. సుమతి, ఐపీఎస్ పర్యవేక్షణలో, ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ బి. అనురాధ, ఐపీఎస్ తదితర పోలీసు ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో ఎస్ఓటీ, నాగోల్ పోలీసులు చేపట్టారు.

# సంగారెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నది ఎవరు ?

: హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం సంగారెడ్డి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులను కోరితే, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు విజేందర్ రెడ్డి, శ్రీకాంత్ రామప్ప, రాజేందర్ రెడ్డిలు ఆరోపించారు. సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆరు నెలల్లో పూర్తి కావాల్సిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు రెండున్నరేళ్లు గడిచినా పూర్తి కాకపోవడంతో పాటు, నాణ్యతా లోపాలతో, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అయితే, దీనిని వక్రీకరించి ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లేలా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి నుంచి పాత బస్టాండ్ వరకు రహదారిని విస్తరించి అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రస్తుతం తానే నిధులు తీసుకొచ్చానని చెబుతూనే 50 అడుగుల రోడ్డు సరిపోతుందని జగ్గారెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపు అభివృద్ధిని అడ్డుకుంటూ, మరోవైపు ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం



సరికాదన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో ప్రతి వార్డుకు రూ. 8 కోట్ల నిధులు తీసుకొస్తానని హామీ ఇచ్చి చైర్మన్ పదవిని గెలుచుకున్న తర్వాత మాట మార్చారని జగ్గారెడ్డి పై ఆరోపణలు చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఏ పార్టీకి చెందిన కౌన్సిలర్ అయినా అభివృద్ధి పనులకు సహకరించామని, ప్రస్తుతం ప్రతిపక్ష కౌన్సిలర్లకు నిధులు కేటాయించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆరోగ్యం బాగోలేకపోయినా నిరంతరం ప్రజల కోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అని వారు కొనియాడారు. చిరు వ్యాపారులకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డుకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించామని, ఆ పనులను పూర్తి చేసి చిరు వ్యాపారులు గౌరవంగా వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో సంగారెడ్డి ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. సీఎం వస్తే నిధులు వస్తాయని ప్రజలు ఆశించినప్పటికీ, ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలా నిర్వహించారని విమర్శించారు. తమ హయాంలో అభివృద్ధి చేసిన పార్కుకు అవార్డు వచ్చిందని తెలిపారు. ముగ్గురు ముఖ్యమంత్రులు సందర్శించిన రాజీవ్ పార్కును సైతం ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి చేయలేకపోయిందని ఆరోపించారు. ఐబీ వద్ద విగ్రహాల ఏర్పాటుకు హడావుడిగా సీఎం వస్తున్నారని చెప్పి ఐబీ గోడను కూల్చి, కొంతవరకు బీటీ రోడ్డు వేసి పనులను నిలిపివేశారని ఆరోపించారు. వ్యక్తిగత విమర్శలు మానుకుని, నిబంధనల ప్రకారం బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపడితే సంగారెడ్డి ప్రజలకు మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, లాడే, మల్లేశం, మనీష్ గౌడ్, శ్రీకాంత్, వాజిద్, మజీద్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.